హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.146	212	241
సూర్యాపేట	రూ.140	210	240
నల్లగొండ	రూ.144	209	238

ఉష్ణోగ్రత గరిష్ఠం 31.0 । కనిష్ఠం 19.4



నల్లగొండలో సిద్ధమైన మాజీ సీఎం కేసీఆర్ సభా ప్రాంగణం

కృష్ణా జలాలపై.. సమరం

కృష్ణాజలాల అంశంపై నల్లగొండ జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. మంగళవారం కృష్ణాజలాల హక్కుల సాధన పేరుతో బీఆర్ఎస్ సభ ఏర్పాటుచేసింది. ఈ సభకు మాజీ సీఎం కేసీఆర్ రానున్నారు. కాగా, పోటీగా కాంగ్రెస్ నల్లగొండ జిల్లా కేంద్రంలో సభలు ఏర్పాటు చేయడంతో ఉత్కంఠ ఏర్పడింది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ)

- నేడు నల్లగొండలో బీఆర్ఎస్ సభ, పోటీగా కాంగ్రెస్ నిరసన
- కృష్ణా జలాల హక్కుల పరిరక్షణకు జిల్లా కేంద్రంలో ఆందోళనలు
- హాజరుకానున్న మాజీ సీఎం కేసీఆర్
- నల్లగొండలో తీవ్ర ఉత్కంఠ

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'కృష్ణా జలాల హక్కుల పరిరక్షణ' సభ మంగళవారం సాయంత్రం 3గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి బైపాస్ వద్ద భారీ బహిరంగసభ నిర్వహించనున్నారు. ఈ సభకు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో పాటు ఇతర ముఖ్యనేతలు హాజరుకానున్నారు. మరోవైపు కృష్ణాజలాల హక్కులు సాధించడంలో బీఆర్ఎస్ వైఫల్యం చెందిందని,కాంగ్రెస్ నేతలు పోటీగా నిరసన సభను నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈసభలో ఎల్ఈడీల ద్వారా బీఆర్ఎస్ వైఫల్యాలను వివరిస్తామని, జిల్లాలోని కృష్ణా ఆధారిత ప్రాజెక్టులను కుర్చీవేసుకొని కట్టిస్తామన్న హామీని విస్మరించిన మాజీ సీఎం కేసీఆర్ ద్రోహం చేశారని, ఆ విషయాన్ని ప్రజలకు వెల్లడించేలా క్లాక్‌టవర్ సెంటర్‌లోనే నిరసన సభ నిర్వహిస్తాని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. గులాబీరంగు కుర్చీ,గులాబీకండువా, మాజీ సీఎంకేసీఆర్ ఫొటో ఏర్పాటు చేసి నిరసన తెలపాలని కాంగ్రెస్ నిర్ణయించింది. రెండు పార్టీలు నల్లగొండ కేంద్రంగా పోటాపోటీగా సభల నిర్వహణకు సిద్ధమవడంతో అందరి దృష్టి నల్లగొండపై ఏర్పడింది. ఉదయం 11గంటలకు కాంగ్రెస్ నిరసన సభ, సాయంత్రం 3గంటలకు బీఆర్ఎస్ సభ నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ సభకు ఉమ్మడి జిల్లా నుంచేగాక, మహబూబ్‌నగర్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల నుంచి ప్రజలను తరలించనున్నారు.

నల్లగొండ కేంద్రంగా జలయుద్ధం

కృష్ణాజలాల కేటాయింపులు, ప్రాజెక్టుల నిర్వహణ అంశాలు కేంద్రం పరిధిలోకి వెళ్లడానికి తమరంటే తమరు కారణమని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పరస్పర విమర్శలతో రాష్ట్రంలో జలరాజకీయం వేడెక్కింది. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నల్లగొండ కేంద్రంగా ఇరుపార్టీలు శ్రీకారం చుట్టాయి. కృష్ణా బేసిన్‌కు ఆయువుపట్టుగా పేర్కొనే నల్లగొండ జిల్లా నుంచే రెండు పార్టీలు ఉద్యమానికి శ్రీకారం చుట్టడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దాదాపు ఏకపక్ష విజయాన్ని ఇచ్చిన ఈ జిల్లాలోనే కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపడం ద్వారా ప్రజల్లోకి వెళ్లేలా బీఆర్ఎస్ వ్యూహం రూపొందించింది. ఉద్దండ నేతలున్న ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ సైతం అదే రీతిలో బీఆర్ఎస్‌పై విరుచుకుపడుతోంది. సీనియర్ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీఆర్ఎస్ పాలనలో నదీజలాల హక్కులసాధనలో వైఫల్యాలపై ధ్వజమెత్తుతున్నారు. జలాల విషయంలో బీఆర్ఎస్ బుకాయిస్తోందని, వారి హయాంలోనే కేఆర్ఎంబీకి అప్పగింత, జలాలను ఏపీకి ధారాదత్తంచేసిందని విమర్శిస్తున్నారు.

భారీ పోలీస్ బందోబస్తు

నల్లగొండ: నల్లగొండలో ఓ వైపు బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ, మరో వైపు కాంగ్రెస్ మినీ సభ పోటాపోటీగా ఏర్పాటు చేస్తుండటంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ రెండు రాజకీయ సభలకు పోలీసులు అనుమతి ఇచ్చారు. అయితే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హెలీకాప్టర్ ల్యాండింగ్ కోసం ఆ పార్టీ నాయకులు సోమవారం రాత్రి వరకు కలెక్టర్ అనుమతి కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. బైపాస్ రోడ్డులో జరిగే బీఆర్ఎస్ సభకు భారీ సంఖ్యలో జనసమీకరణ చేస్తుండటంతో పోలీసులు అదే స్థాయిలో భారీ బందోబస్తు దిశగా చర్యలు తీసుకుంటున్నారు. బీఆర్ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల నుంచి జనసమీకరణ చేస్తోంది. దీంతో జిల్లా పోలీస్‌శాఖ సుమారు 300 మందితో బందోబస్తుకు నిర్ణయించింది. వివిధ జిల్లాలో ఉన్న డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో పాటు కానిస్టేబుళ్లు, హోంగార్డులను బందోబస్తుకు కేటాయించారు. నల్లగొండ ఇన్‌చార్జి డీఎస్పీ లక్ష్మీనారాయణకు బందోబస్తు బాధ్యతలు అప్పగించి ఎస్పీ చందనాదీప్తి పర్యవేక్షిస్తున్నారు. గడియారం సెంటర్‌లో కాంగ్రెస్ సభకు సైతం పోలీసుల అనుమతితో ఉంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేస్తున్నారు.

నేడు కాంగ్రెస్ మినీ నిరసన సభ

నల్లగొండ: నల్లగొండ జిల్లాను మాజీ సీఎం కేసీఆర్ ఎడారిగా మార్చారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నిర్వహించనున్న సభకు నిరసనగా మంగళవారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో కాంగ్రెస్ మినీ నిరసన సభ నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు వంగూరి లక్ష్మయ్య, మునిసిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ వద్ద కుర్చీ వేసుకుని కూర్చుని పూర్తి చేయిస్తానని మాట తప్పిన కేసీఆర్ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నాడో అని ప్రశ్నించారు. కేసీఆర్ రాకకు నిరసనగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు గడియారం సెంటర్‌లో పింక్ కుర్చీ, టవల్ వేసి, కేసీఆర్ ఫొటోను పెట్టి నిరసన తెలపడంతో పాటు ఎల్ఈడీ టీవీల ద్వారా కేసీఆర్ గతంలో మాట్లాడిన మాటలను ప్రదర్శిస్తామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీకి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క స్థానం కూడా దక్కదన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జగన్ మాట్లాడిన మాటలు పరిశీలిస్తే కేసీఆర్ వల్లే ఏపీకి నీళ్లు వెళ్తున్నాయని అర్థం అవుతుందని గుర్తుచేశారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆమరణ నిరహారదీక్ష చేశారన్నారు.



సమావేశంలోమాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ చేతగానితనం వల్లే..

- కృష్ణానది జలాల హక్కులను కోల్పోయాం
- చలో నల్లగొండకు భారీగా ప్రజలు
- మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



నల్లగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే కృష్ణానది జలాల హక్కులను కోల్పోయాం. కృష్ణానది ప్రాజెక్టులో హక్కులను కాపాడుకునేందుకే నల్లగొండలో సభ నిర్వహిస్తున్నాం.ఈ సభకు ఉమ్మడి జిల్లాతో పాటు ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో తరలివస్తారు. కాంగ్రెస్, కేంద్రం లోని బీజేపీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది. కాంగ్రెస్ సీఎంతో పాటు మంత్రులు సాగర్ ప్రాజెక్టును ఎందుకు సందర్శించలేదు. కృష్ణా జలవివాదం అ నేది తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్య. జలాల హక్కులను కేఆర్ఎంబీకి అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చినా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకోలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ద్రోహులుగా, ఏపీ నాయకులకు ఏజెంట్లుగా మారారు. కృష్ణా జలాల హక్కులపై బీఆర్ఎస్ పోరాటం వల్లే కేఆర్ఎంబీకి అప్పజెప్పలేదని కాంగ్రెస్ తీర్మానం చేసింది. తెలంగాణ ప్రజలు మరోసారి నీటికోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఉమ్మడి జిల్లాలో పలువురు అధికారుల బదిలీ

నల్లగొండ/నల్లగొండ టౌన్, రామగిరి ఫిబ్రవరి 12 : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, ఎక్సైజ్‌శాఖల పరిధిలో పనిచేస్తున్న ఉమ్మడి జిల్లా అధికారులను బదిలీచేస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఎక్సైజ్‌శాఖ కమిషనర్ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో 15మంది, ఎక్సైజ్‌శాఖలో 19మంది బదిలీ అయ్యారు.

బదిలీ అయిన అధికారులు ఇలా..

అధికారి	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
వీవీ.అప్పారావు	ఖమ్మం జిల్లా జడ్పీ సీఈవో	సూర్యాపేట జడ్పీ సీఈవో
సీహెచ్.కృష్ణారెడ్డి	యాదాద్రి జిల్లా జడ్పీ సీఈవో	రంగారెడ్డి జడ్పీ సీఈవో
ఎం.శోభారాణి	హైదరాబాద్ టీఎస్ఐఆర్‌డీ సీఈవో	యాదాద్రి జడ్పీ సీఈవో
మధుసూదన్‌రాజు	యాదాద్రి డీఆర్డీవో	సూర్యాపేట డీఆర్డీవో
కాళిందిని	నల్లగొండ డీఆర్డీవో	ఆదిలాబాద్ జడ్పీ డిప్యూటీ సీఈవో
ఎస్.కిరణ్‌కుమార్	సూర్యాపేట డీఆర్డీవో	వ్యవసాయశాఖకు బదిలీ
ఎంఏ.కృష్ణన్	వికారాబాద్ డీఆర్డీవో	యాదాద్రి డీఆర్డీవో
టి.నాగిరెడ్డి	యాదాద్రి డీఆర్డీవో	నల్లగొండ డీఆర్డీవో
జి.సురేష్	సూర్యాపేట జడ్పీ డిప్యూటీ సీఈవో	యాదాద్రి అదనపు డీఆర్డీవో
బి.శ్రీనివాసరావు	యాదాద్రి జడ్పీ డిప్యూటి సీఈవో	నల్లగొండ డిప్యూటీ సీఈవో
విష్ణువర్ధన్‌రెడ్డి	నల్లగొండ డీపీవో	యాదాద్రి డిప్యూటీ సీఈవో
బి.శిరీష	ఖమ్మం అదనపు డీఆర్డీవో	సూర్యాపేట డిప్యూటీ సీఈవో
కాశరాములు	నారాయణపేట డీపీవో	నల్లగొండ డీపీవో
యాదయ్య	సూర్యాపేట డీపీవో	మెదక్ డీపీవో
సురేష్‌కుమార్	వనపర్తి డీపీవో	సూర్యాపేట డీపీవో

ఎక్సైజ్ శాఖలో..

ఏ.శంభుప్రసాద్	ఏసీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, నల్లగొండ	హైదరాబాద్
తిరుపతిరెడ్డి	ఎస్‌హెచ్‌వో, సూర్యాపేట	ఎస్‌హెచ్‌వో, మహేశ్వరం
టి.శేఖర్	ఎస్‌హెచ్‌వో, నకిరేకల్	ఎస్‌హెచ్‌వో, షాద్‌నగర్
జి.వెంకటేశం	ఎస్‌హెచ్‌వో, దేవరకొండ	సీపీ రావులపల్లి-1
వి.వెంకటేశ్వర్‌రెడ్డి	ఎస్‌హెచ్‌వో, నల్లగొండ	ఎన్‌ఫోర్స్‌మెంట్, మహబూబ్‌నగర్
బి.నాగిరెడ్డి	ఎస్‌హెచ్‌వో, భువనగిరి	ఎస్‌హెచ్‌వో, కొల్హాపూర్
వై.శ్రీనివాస్	ఎస్‌హెచ్‌వో, కోదాడ	బీఎంపీపీ, బల్గేరా-2
శీలం మల్లయ్య	ఐఎంఎల్ డిపో, నల్లగొండ	ఎస్‌హెచ్‌వో, సూర్యాపేట
ఏ.సూర్యప్రకాశ్	దేవరకొండ	నాంపల్లి
ఏ.మధు	డీటీఎఫ్, నల్లగొండ	ధూల్‌పేట
ఎంవీ.ప్రసన్నకుమార్	చివ్వెంల	ముషీరాబాద్
పి.శివకృష్ణ	ఎన్‌ఫోర్స్‌మెంట్, నల్లగొండ	డీటీఎఫ్, సికింద్రాబాద్
ఏ.అఖిల్‌కుమార్	చండూర్	ఎన్‌ఫోర్స్‌మెంట్, రంగారెడ్డి
చాంద్‌బీ	కోదాడ	నకిరేకల్
కె.సుధామాధురి	నల్లగొండ	ఘన్‌పూర్
ఎంకేఏ.అజీమ్	నకిరేకల్	క్యాంప్రికాన్ డీసీటీరియస్, మేడ్చల్
ఆర్.బాలోజీనాయక్	ఎస్‌హెచ్‌వో, తుంగతుర్తి	రామన్నపేట
జి.వెంకటేశ్వర్లు	డీటీఎఫ్, నల్లగొండ	శంషాబాద్
జి.నాగలత	ఎస్‌హెచ్‌వో, రామన్నపేట	ఎస్ఎస్ఎల్, బోధన్

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 12 : 'ప్రజావాణి' అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ హరిచందన అన్నారు. 'ప్రజావాణి'లో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలను తీసుకున్నారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీదారులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటి దరఖాస్తులు అప్పుడే పరిష్కరించాలన్నారు. ఒకసారి వచ్చిన దరఖాస్తు మళ్లీ రాకుండా చూసుకోవాలన్నారు. ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కాగా, సోమవారం 'ప్రజావాణి'లో మొత్తం 50మంది అర్జీలు అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

పోలీస్‌శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి

ఎస్పీ చందనా దీప్తి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 12 : ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజాసమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తున్నామని ఎస్పీ చందనా దీప్తి అన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డేలో భాగంగా పోలీస్ కార్యాలయానికి వచ్చిన వివిధ ప్రాంతాలకు చెందిన 40 మంది నుంచి అర్జీలను తీసుకుని వారితో మాట్లాడారు. వారి సమస్యలకు సంబంధించిన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల్లో భూసమస్యలు, భార్యాభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపైనే ఫిర్యాదులు అధికంగా వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించాలన్నారు. సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఫిర్యాదుదారుడికి భరోసా కలిగించాలన్నారు. అర్జీలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.



ఫిర్యాదులను తీసుకొని బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ చందనా దీప్తి

సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి

పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం దర్బారు నిర్వహించి ఏఆర్ సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల బందోబస్తులు,ఎస్కార్టులు వంటి వాటి విధి నిర్వహణలో సిబ్బందికి ఎదురయ్యే సమస్యల పరిష్కార దిశగా అన్నిరకాల చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కే.హనుమంతరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు హరిబాబు, సంతోష్, సురప్పానాయుడు, ఆర్ఎస్ఐలు కల్యాణ్ రాజ్, రాజీవ్, నాగరాజు, మమత సిబ్బంది పాల్గొన్నారు.



హరిహరులకు విశేష పూజలు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 12: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. శ్రీవైష్ణవ పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో కొండగుహాలో కొలువైన లక్ష్మీనృసింహుడికి, శివాలయంలో రామలింగేశ్వరుడికి శైవాగమ పద్ధతిలో నిత్యవిధి కైంకర్యాలు నిర్వహించారు. సుప్రభాతంతో లక్ష్మీనృసింహుడిని మేల్కొలిపిన ఆచార్యులు గర్భాలయంలోని మూలమూర్తులకు, సువర్ణ ప్రతిష్టా అలంకారమూర్తులను వేద మంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం జరిపి తులసీ దళాలతో అర్చించారు. అష్టభుజి ప్రాకార మండపంలో లక్ష్మీనృసింహుడిని దివ్యమనోహరంగా అలంకరించిన ఆచార్యులు విశ్వక్సేనుడికి తొలి పూజలతో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరు కల్యాణోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండపైన శివాలయంలో పర్వత వర్ధినీ సమేత రామలిగేశ్వరుడిని, ముఖమండపంలోని స్ఫటిక మూర్తులను అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం వేళ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల అలంకార వెండి జోడు సేవలు, శివాలయంలో శివ పార్వతుల ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాల ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి తిరువీధుల్లో సేవోత్సవం నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.27,78,618 ఆదాయం సమకూరినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.



శివాలయంలో స్ఫటికమూర్తులకు హారతి నివేదిస్తున్న అర్చకులు

16న రథసప్తమి వేడుకలు

ఏకశిఖరవాసుడు కొలువైన యాదగిరిక్షేత్రంలో ఈ నెల 16వ తేదీన రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించనున్నట్టు దేవస్థాన ఈవో రామకృష్ణారావు సోమవారం ప్రకటనలో తెలిపారు. లక్ష్మీనృసింహుడిని సూర్యప్రభ వాహనంపై అధిష్టింపజేసి ఉదయం 6.40గంటలకు తిరువీధుల్లో ఊరేగింపు నిర్వహించి, ప్రధానాలయ తూర్పు పంచతల రాజగోపురం ముందు అర్చకబృందం, వేదపండితులు చతుర్వేద పారాయణం చేసి రథసప్తమి విశిష్టతను వివరిస్తారని, సాయంత్రం 7గంటలకు స్వర్ణతాపడ దివ్యవిమాన రథంపై తీర్చిదిద్ది తిరువీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

A VI ANAND FANTASY
From the Director of
ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోవు - మల్లాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ | స్కై మాల్ - సనత్‌నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ | షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | SVసినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ | వర్తకి 70 ఎ/సి - అల్వాల్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | వైజయంతి 70 ఎ/సి - నాచారం
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | BR హైటెక్ - మాదాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య కమం. - మహబూబాబాద్
దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూరు
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
భవాని ఎ/సి - కాజీపేట్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
సాయి బాలాజీ - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట

కరీంనగర్
మమత70 - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీ రామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల

అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
విజయ్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
వేణుమాల్ - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూరు
వి. శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ70 - వనపర్తి
మల్టిప్లెక్స్ - గద్వాల్
మనోహర్70 - నారాయణపేట్
శ్రీ సాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - ఆమన్‌గల్
దేవి70ఎంఎం - జడ్చర్ల
వనయాంబ - ముక్తిపాడు

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విక్టోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ

వసుంధర - భువనగిరి
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
అచ్చిరెడ్డి - హాలియా
సుబవ70 - చిట్యాల


ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ తిరుమల - తాండూరు
శ్రీభవాని ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మీరజ్ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
అపర్ణ 70ఎంఎం - మాన్వి
లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్ - దేశాయిక్యాంప్
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం

శ్రీరమణ 35- అంబర్‌పేట్ | సాయిపూజ 70- సూరారం | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | శివరంజని 70 - ఇస్నాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్
మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
మరియు మీ అభిమాన థియేటర్లలో
SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

BLASTING BLOCKBUSTER నేడే చూడండి




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15,6.15,9.45

GLOBAL CINEMAS LLP

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అలియాబాద్

BHAVANI FILMS 9848028739

వాలెంటైన్స్ డే స్పెషల్
రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30

SRIMATHA CREATIONS RELEASE 9396820630



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
వెంకటరమణ/పద్మావతి - కాచిగూడ 2.45,6.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,6.30
తాట్కూరి - ఇసిఐఎల్ 2.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 2.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.05
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,6.00
లక్ష్మి - శంషాబాద్ 1.30,2.30,6.00,9.00
వర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి



హాలియాలో విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు సురేందర్, భగత్

హాలియా, ఫిబ్రవరి 12: నల్లగొండ జిల్లాకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే బహిరంగసభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు జాజుల సురేందర్, నోముల భగత్ పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా హాలియాలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు కాపాడితే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వానికి అప్పజెబుతోందన్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ లేదని చెబుతూనే శాసనసభలో ప్రభుత్వం తీర్మానాలు ప్రవేశపెట్టడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తే భవిష్యత్‌లో ఐదు జిల్లాలు ఎడారిగా మారే ప్రమాదముందన్నారు. కార్యక్రమంలో ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్, మార్కెట్ చైర్మన్ వెంకటేశ్వర్లు, నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జటావత్ రవినాయక్, తాటి సత్యపాల్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, సురభి రాంబాబు, శ్రీకర్‌నాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

హుజూర్‌నగర్: అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అరాచకాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు. పట్టణంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు అరాచకాలు చేస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మునిసిపాలిటీలో అక్రమంగా ఇంటి నెంబర్లు ఇస్తున్నారని ఆరోపించారు. మోడల్ కాలనీ నిర్మాణానికి తన హయాంలో రూ.33కోట్లు మంజూరు చేయించానన్నారు. వెంటనే మోడల్ కాలనీని పూర్తిచేయించాలన్నారు. శ్రీశైలం నుంచి నీరు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సాగర్‌ను ఎడారిగా మారుస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, ఉపేందర్‌యాదవ్, అమర్‌గౌడ్, దొడ్డా నరసింహారావు, కడియం వెంకటరెడ్డి, సోమగాని ప్రదీప్ పాల్గొన్నారు.

కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించడం సరికాదు

కోదాడ: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు. కోదాడలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించడాన్ని నిరసిస్తూ మాజీ సీఎం కేసీఆర్ నల్లగొండలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కృష్ణాజలాలను కేంద్రానికి అప్పగిస్తే ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, రంగారెడ్డి, మరో రెండు జిల్లాలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో నది జలాలలో మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండేందుకు నది జలాలను కేంద్రానికి అప్పగించటాన్ని నిరసిస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ నాయకులు అవగాహనలేక మాట్లాడుతున్నారు

దేవరకొండ: నల్లగొండలో జరిగే బహిరంగ సభకు దేవరకొండ నియోజకవర్గం నుంచి 12వేల మందిని తరలిస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. దేవరకొండలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మధ్యాహ్నం మూడు గంటలకు జరగనున్న బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని, సభను విజయవంతం చేయాలన్నారు. ప్రాజెక్టులపై కాంగ్రెస్ నాయకులకు అవగాహనలేక విమర్శలు చేస్తున్నారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మారేపాకల సురేష్‌గౌడ్, వేములరాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోంది

మునుగోడు: నల్లగొండ జిల్లాకేంద్రంలో నిర్వహించే మాజీ సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త నందికంటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు. మునుగోడులో సోమవారం జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాలను అందించడంలో రైతులకు అన్యాయం చేస్తోందన్నారు. ఈ తప్పులను వివరిస్తూ రైతులను చైతన్యం చేయాలన్నారు. సమావేశంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, సంస్థాన్‌నారాయణపురం జడ్పీటీసీ వీరమళ్ల భానుమతి వెంకటేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పోలగోని సైదులుగౌడ్, పగిళ్ల సతీష్, మాదగోని అంజయ్య, కత్తుల లక్ష్మయ్య, ఐతగోని విజయ్ పాల్గొన్నారు.

కేసీఆర్ సభను అడ్డుకుంటాం

నల్లగొండ, ఫిబ్రవరి 12 : నల్లగొండ జిల్లాను అన్నిరంగాల్లో అన్యాయం చేయడంతో పాటు ఎడారిగా మార్చిన కేసీఆర్‌కు నల్లగొండలో అడుగుపెట్టే అర్హత లేదని నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం నల్లగొండలో నిర్వహించే కేసీఆర్ సభను అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకుని ప్రజలను మభ్యపెట్టడంతో పాటు ప్రజల దృష్టిని మరల్చడానికి మాత్రమే నల్లగొండలో కృష్ణా జలాల హక్కుల పేరిట సభను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సభను రైతులు, ప్రజలు స్వచ్ఛందంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. నల్లగొండలో బీఆర్ఎస్ సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అడ్డుకోవడం ఖాయమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మాజీ సీఎం కేసీఆర్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

జగన్‌తో కేసీఆర్ అక్రమ ఒప్పందం

కోదాడ టౌన్ : ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌తో కేసీఆర్ అక్రమ ఒప్పందం పెట్టుకుని పోతిరెడ్డికి నీళ్లు తీసుకుపోయేలా చేశారని కాంగ్రెస్ పార్టీ పీసీసీ రాష్ట్ర డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఆరోపించారు. కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ వల్లే శ్రీశైలం నీటిని జగన్ ప్రభుత్వం తీసుకెళ్తుంది నిజం కాదా ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సీఎం జగన్ మాట్లాడుతూ కేసీఆర్ సహాయం చేశారని, సభలోనే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. ఇది చాలదన్నట్టు నల్గొండలో సభ పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కేసీఆర్ కొత్తనాటకం ఆడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, కిసాన్‌సెల్ అధ్యక్షుడు షేక్ ముస్తాఫా, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాసరావు, సోషల్ మీడియా మునగాల మండల అధ్యక్షుడు జిల్లేపల్లి గోపిచంద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డేగ శ్రీధర్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రజనీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్

భువనగిరి టౌన్ : ప్రాజెక్టుల అప్పగింత పేరిట మాజీ సీఎం కేసీఆర్ అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ చలో నల్లగొండ సభను నిరసిస్తూ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం భువనగిరిలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సాగర్ ప్రాజెక్టును కేఆర్ఎంబీ అప్పగించింది గత ప్రభుత్వమని, నేటి సభకు ఎవరూ వెళ్లవద్దన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మునిసిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్, కిసాన్‌సెల్ నాయకులు ఆదిరెడ్డి, మామిడి నరేందర్‌రెడ్డి, దశరథ, అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

శివసేన నిరసన

తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారాన్ని అడ్డుకున్న మాజీ సీఎం కేసీఆర్ బహిరంగ సభను నల్లగొండలో అడ్డుకుంటామని తెలంగాణ ఉద్యమకారుడు, శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు సోమవారం భువనగిరిలో నిరసన తెలిపారు. ఆయన వెంట నాయకులు బండారు సుమన్, నేమిల శివ, సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

సభను బహిష్కరించాలి

చౌటుప్పల్ టౌన్: కృష్ణా జలాల సమస్యపై ప్రజలను మభ్య పెట్టేందుకు నల్లగొండలో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న సభను రాజకీయాలకతీతంగా బహిష్కరించాలని డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ కోరారు. చౌటుప్పల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కృష్ణా నదిపై ప్రాజెక్టులు నిర్మించకుండా ఉమ్మడి జిల్లాకు కేసీఆర్ తీరని అన్యాయం చేశారన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తడక కిరణ్, అమర్, గోశిక రవి, ఎండీ రహీం, పిల్లలమర్రి యాదగిరి ఉన్నారు.



సూర్యాపేట జిల్లాకేంద్రంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాహుల్‌హెగ్డే

గంజాయి విక్రయించి జల్సాలు చేస్తూ

ముగ్గురు యువకుల అరెస్టు

- 1.5 కిలోల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ

సూర్యాపేటక్రైం, ఫిబ్రవరి 12: గంజాయి పీల్చుతూ, ఇతరులకు విక్రయించి డబ్బులు సంపాదించే యువకులను సూర్యాపేట జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను పోలీస్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డే బీకే వెల్లడించారు. సోమవారం ఉదయం జాతీయ రహదారి జమ్మిగడ్డ ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు జమ్మిగడ్డలోని రాజీవ్‌పార్కు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వాహనాలు తనికీ చేయగా 1.5కిలోల గంజాయి వారి వద్ద ఉన్న బస్తాలో గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. హైదరాబాద్‌కు చెందిన రోషన్ కుమార్‌సింగ్ గత సంవత్సరం గంజాయి రవాణ కేసులో ఖమ్మం జైలుకు వెళ్లి వచ్చాడు. అదే సమయంలో గంజాయి కేసులో జైలుకు వెళ్లిన ఖమ్మం జిల్లాకు చెందిన మహమ్మద్ అంజద్‌పాషా, తెలనాగి మురుగేష్ అతనికి పరిచయమయ్యారు. ముగ్గురు కలిసి గంజాయి తీసుకొచ్చుకొని సేవించి మిగిలిన గంజాయి విక్రయించేవారు. వచ్చిన డబ్బులతో జల్సాలకు ఖర్చు చేసేవారు. తెలనాగి మురుగేష్, మహమ్మద్ అంజద్ పాషా తన స్నేహితుడైన రోషన్‌కుమార్ సింగ్‌కు ఫోన్‌చేసి తమకు గంజాయి కావాలని కోరారు. రోషన్‌కుమార్ సింగ్ అరకు నుంచి ఐదు కిలోల గంజాయిని కిలో రూ.10 వేలకు కొనుగోలు చేసి, అందులో 3.5కిలోల గంజాయిని కిలో రూ.15వేలకు హైదరాబాద్‌లో విక్రయించి మిగిలిన 1.5కిలోల గంజాయి తీసుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజీవ్‌పార్కుకు చేరుకున్నాడు. అలాగే గంజాయి కోసం స్నేహితులు అంజద్ పాషా, మురుగేష్‌లు ఖమ్మం జిల్లా కేంద్రం నుంచి రాజీవ్ పార్కుకు చేరుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు అక్కడి చేరుకొని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ మేక నాగేశ్వర్‌రావు, డీఎస్పీ నాగభూషణం, పట్టణ సీఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

మాడ్గులపల్లి: నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండల కేంద్రంలో గంజాయి కలకలం రేపింది. మండల కేంద్రంలోని ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు సోమవారం ఉదయం పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. రూరల్ సీఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం కేంద్రపార జిల్లా మహంగా గ్రామానికి చెందిన షేక్ మాజమ్‌అలీ అనే వ్యక్తి మాడ్గులపల్లి మండల కేంద్రంలోని రాజుస్ ఫేమస్ ఫాస్ట్ ఫుడ్‌సెంటర్‌లో పనిచేస్తూ జీవిస్తున్నాడు. మండల కేంద్రంలో పలు గంజాయిని చాక్లెట్ రూపంలో ప్యాక్ చేసి యువకులను టార్గెట్‌గా చేస్తూ అమ్ముతున్నాడు. దీంతో పోలీసులకు సమాచారం అందడంతో అతన్ని అదుపులోకి తీసుకొని ఒక కవర్‌లో ఎండిన గంజాయి 25గ్రాముల ప్యాకెట్‌తోపాటు 676 గ్రాముల మూడు చార్మినార్ గోల్డ్ మునక్క అనే పేరుగల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు మాజమ్‌అలీ ఒడిషా రాష్ట్రంలో ఓ వ్యక్తి వద్ద గంజాయి, గంజాయి చాక్లెట్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి మాడ్గులపల్లిలో యువకులకు ఎక్కువ డబ్బులకు విక్రయిస్తున్నాడు. నిందితుడు మాజమ్‌అలీపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు చెర్వుగట్టు ముస్తాబు



చెర్వుగట్టులోని నంది విగ్రహానికి రంగులు వేస్తున్న కార్మికులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. వారం రోజుల పాటు నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని దేవస్థాన అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఉత్సవాల విశేషాలను ప్రచారం చేసే ప్రచార రథాలు ఇప్పటికే జిల్లాలకు వెళ్లగా, ప్రచార వాల్‌పోస్టర్లను విస్తృతంగా పంపిణీచేశారు. గుట్టపైన స్వామి వారి ప్రధాన కార్యాలయంతో పాటుగా ఇతర దర్శనీయ స్థలాలు, ఉపాలయాలు, గుట్ట కింద అమ్మవారి ఆలయ ప్రాంగణాలను రంగులతో తీర్చిదిద్దే పనులు పూర్తి కావస్తున్నాయి.

ఇవీ బ్రహోత్సవాల విశేషాలు

వారం రోజుల పాటు జరిగే ఉత్సవాలు భక్తులను విశేషంగా అలరించనున్నాయి. ఈ నెల 14వ తేదీన నల్లగొండలో నగరోత్సవం, 16న గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభించే 16వ తేదీ రాత్రి (తెల్లవారితే 17న) స్వామి వారి కల్యాణోత్సవం, 17 రాత్రి (తెల్లవారితే 18) అగ్నిగుండాలు, 18 రాత్రి (తెల్లవారితే 19)న దోపోత్సవం, అశ్వవాహన సేవ, 20న పుష్పోత్సవం, 21వ తేదీన గజవాహన సేవతో ఉత్సవాలు ముగిస్తారు.

నిశీధిలో విషాదం

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాత్రి పూట రోడ్డు ప్రమాదాలు
- ఐదుగురి మృత్యువాత

నిశీధిలో విషాదాలు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తెల్లవారుజామున వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు మృత్యువాతపడ్డారు. నల్లగొండ జిల్లాకేంద్రం సమీపంలోని మర్రిగూడ బైపాస్ వద్ద జరిగిన లారీ ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులు మృతిచెందారు. కొడుకులు చనిపోవడంతో వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో రోడ్డు దాటుతుండగా వ్యక్తి, యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలంలో బైక్‌పై నుంచి పడి మహిళ మృతిచెందింది. మునగాల మండలంలో ఆటోను లారీ ఢీకొనడంతో మహిళ మృతిచెందింది.

విద్యార్థులను చిదిమేసిన లారీ



మణికుమార్(ఫైల్)

నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన కంబాలపల్లి రేవంత్(21), నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన యర్రా మణికుమార్(21) నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. కొంతమంది స్నేహితులతో కలిసి ఆదివారం మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో జరిగిన స్నేహితుడి సోదరి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. రాత్రి బరాత్ అనంతరం ద్విచక్రవాహనంపై చిట్యాల సమీపంలోని ఓ దాబా హోటల్‌కు వెళ్లి భోజనం చేశారు. తెల్లవారుజామున తిరిగి వస్తుండగా మర్రిగూడ బైపాస్ వద్ద హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికులు పోలీసులకు సమాచారమివ్వటంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి కారకుడైన లారీడ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. యర్రా మణికుమార్ తండ్రి రమేష్ హైదరాబాద్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్నాడు. రమేష్ దంపతులకు మణికుమార్ ఒక్కడే కుమారుడు. రేవంత్ తల్లి యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

దైవ దర్శనానికి వచ్చి తిరిగి వెళ్తుండగా..



నవనీత (ఫైల్)

భువనగిరి రూరల్: మల్కాజిగిరి జిల్లా ఉప్పల్‌కు చెందిన భూరుగుల రామిరెడ్డి అతని భార్య నవనీత (28), కుటుంబ సభ్యులు కలిసి యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు. రాత్రి అక్కడే బస చేశారు. తెల్లవారుజామున రామిరెడ్డి బంధువులతో కలిసి కారులో ఉప్పల్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. భార్య నవనీత, ఆమె సోదరుడు సల్ల సుధాకర్‌రెడ్డి బైక్‌పై ఉప్పల్‌కు వెళ్తుండగా మార్గమధ్యలోని భువనగిరి శివారులోని రాయగిరి స్పీడ్ బ్రేకర్ల వద్ద బైక్ అదుపు తప్పడంతో వెనుక కూర్చున్న నవనీత కింద పడడంతో తలకు గాయమైంది. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. నవనీతకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రోడ్డు దాటుతుండగా..

కొండమల్లేపల్లి: నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలోని చిన్న అడిశర్లపల్లి సమీపంలో రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో మృతిచెందాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు నుంచి ఉప్పు లోడుతో హైదరాబాద్‌కు వెళ్తున్న లారీని చిన్నఅడిశర్లపల్లి గ్రామసమీపంలో టీ తాగేందుకు డ్రైవర్, క్లీనర్ ఆపారు. లారీ క్లీనర్ పుదుచ్చేరి మురళి టీ తాగి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా వేగంగా కనిగిరి నుంచి హైదరబాద్‌కు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో మురళి గాయాలతో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మురళి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

ఆటోలో ఇంటి సామగ్రి తీసుకెళ్తుండగా...

మునగాల: తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం చెందిన సంకినేటి మోహన్ వెంకట సత్యనారాయణరాజు, భార్య దుర్గానాగలక్ష్మి, మనువడితో కలిసి ఆటోలో ఇంటి సామగ్రి తీసుకొని హైదరాబాద్ దగ్గర ఇబ్రహీంపట్నం వెళ్తున్నారు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా మునగాల మండలంలోని ఆకుపాముల సమీపన జాతీయ రహదారిపై ముందు వెళుతున్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో దుర్గానాగలక్ష్మి(50) అక్కడికక్కడే మృతిచెందింది. వెంకటసత్యనారాయణ, ఆయన మనుమడికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

మద్దిరాల: సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలకేంద్రంలో లారీ ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కనగల్‌కు చెందిన షేక్ ఖాశీం జీవనోపాధి కోసం మూడేళ్లుగా మద్దిరాలలో నివాసముంటూ సుతారీ మేస్త్రీగా జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే మండలకేంద్రంలో సుతారీ పని చేయడానికి రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా వెనక నుంచి దంతాలపల్లి నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ఖాశీంకు తీవ్ర గాయాలు కావడంతో 108వాహనంలో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధునాయుడు తెలిపారు.

కారు డిక్కీలో మహిళ మృతదేహం

చిట్యాల, ఫిబ్రవరి 12 : నల్లగొండ జిల్లా చిట్యాలలో మతిస్థిమితం లేని మహిళ మృతిచెందినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. నల్లగొండ మండలం కేశరాజుపల్లి గ్రామానికి చెందిన ఆవుల ముత్తమ్మ(41) కొంత కాలంగా మతిస్థిమితం లేక తిరుగుతోంది. మూడు రోజుల కిందట ఇంట్లో నుంచి వెళ్లిన ఆమె నార్కట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ చిట్యాలకు చేరుకుంది. చిట్యాలకు చెందిన తొరుపునూరి రాజు అద్దెకు కారు నడుపుతూ జీవిస్తుంటాడు. సోమవారం కారును సర్వీసింగ్‌కు ఇవ్వగా కారు డిక్కీలో ముత్తమ్మ మృతదేహం కనిపించింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఓల్డ్ మోడల్ కారు కావడం డిక్కీకి లాక్ లేకపోవడంతో మహిళ అందులో దూరగానే ఫిట్స్ వచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలి బంధువు మర్రి రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పవర్‌ప్లాంట్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న శంకర్‌నాయక్

నల్లగొండ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతిప్రతినిధి) : యాదాద్రి పవర్‌ప్లాంట్ భూ నిర్వాసితులకు పరిహారాలు, ఉద్యోగాలకు జాబ్‌కార్డులు, పునరావాస కేంద్రాలు పూర్తయిన తర్వాతే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన బాధితులతో కలిసి నల్లగొండ కలెక్టరేట్‌లో కలెక్టర్ దాసరి హరిచందనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ 2015లో అప్పటి సీఎం కేసీఆర్ వీర్లపాలెం వద్ద ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారని, ఈ ప్లాంట్ కింద తాళ్లవీరప్పగూడెం, వీర్లపాలెం, దామరచర్ల చెందిన రైతుల భూములు కోల్పోతే అరకొర నిధులే ఇచ్చారని, ఇంకా భూములకు పరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు. అదేవిధంగా నిర్వాసిత రైతుల కుటుంబాలకు ఉద్యోగాలిస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు. జాబ్‌కార్డులు తక్షణమే అందజేయాలన్నారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదని, ఉన్నతాధికారులు స్పందించి కార్యాచరణ చేపట్టాలని శంకర్‌నాయక్ సూచించారు.

ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు

దామరచర్ల: నల్లగొండ జిల్లా దామరచర్లలో చేపట్టిన యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరిశ్రమ ఏర్పాటుతో తలెత్తే పర్యావరణ సమస్యలపై ప్రజాభిప్రాయం సేకరించాలని ఇటీవల కేంద్ర పర్యావరణ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు ఈ నెల 20వ తేదీన పరిశ్రమ ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణకు ముహూర్తం ఖరారైంది. ఈ నేపథ్యంలో పరిశ్రమ సమీపంలో ఐదు ఎకరాల స్థలంలో పరిశ్రమ సామగ్రిని తొలగించి, చదును చేస్తున్నారు. ప్లాంట్‌లో పనులు నిలిచిపోవడానికి దారి తీసిన పరిస్థితులు, కారణాలతో పూర్తిస్థాయి నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిసింది. ఇంటిలిజెన్స్ నివేదికల తర్వాతే ప్లాంట్‌లో పనుల నిర్వహణపై ప్రభుత్వం స్పందించే అవకాశం కనిపిస్తోందని అధికారవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



ప్రజాభిప్రాయ సేకరణ జరిగే స్థలాన్ని చదును చేస్తున్న కార్మికులు

మేలు చేసేలా మార్కెటింగ్ విధానం ఉండాలి



మాజీ ఎమ్మెల్యే నర్సింహారెడ్డితో మాట్లాడుతున్న జయప్రకాష్ నారాయణ

కట్టంగూరు, ఫిబ్రవరి 12 : రైతులకు మేలు చేసేలా మార్కెటింగ్ విధానం ఉండాలని రిటైర్డ్ ఐఏఎస్, లోక్‌సత్తా జాతీయ నాయకుడు జయప్రకాష్ నారాయణ అన్నారు. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం అయిటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగాదేవిగూడెంలో రైతు ఉత్పత్తిదారులు నిర్వహిస్తున్న కంపెనీని సోమవారం ఆయన సందర్శించారు. రైతు ఉత్పత్తిదారులు ఏర్పాటుచేసిన కంపెనీ రైతులకు మేలు చేసేలా ఆర్థికంగా బలపడాలన్నారు. కంపెనీలో రకరకాల ఉత్పత్తుల తయారీ విధానం చాలాబాగుందన్నారు. ఈ ఎఫ్‌పీవోను ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో, జిల్లాలో ఏర్పాటు చేయాలని సూచించారు. దేశానికి అన్నం పెట్టడం కోసం రైతులు వ్యవసాయం మీద ఆధారపడి సాగు చేస్తున్నారని, ప్రతీ రైతుకు గిట్టుబాటు ధర అందేలా వ్యవస్థ నడవాలన్నారు. దేశంలో పీఏసీఎస్ సొసైటీలకు ప్రభుత్వం రవాణా సదుపాయం ఇస్తుందని, అదే ప్రభుత్వం రూ.10వేల ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేసి రైతులను సంఘటితం చేస్తామంటున్న ప్రభుత్వం, వాటికి ఉచితంగా ట్రాన్స్‌పోర్ట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాబార్డు డీసీఎం వినయ్‌కుమార్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, ఎండీ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ఎండీ రాజు, హెచ్‌వో రావుల విద్యాసాగర్, ఎఫ్‌పీవో చైర్మన్ చెవు గోని సైదమ్మ, ఐఆర్‌డీఎస్ చైర్మన్ రమేష్, డైరెక్టర్లు నంద్యాల అనంతరెడ్డి, బొల్లేపల్లి శేఖర్, లింగారెడ్డి, ధర్మారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా ఐదు నెమళ్లు మృతి



నెమలి కళేబరం

మోతె, ఫిబ్రవరి 12 : సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని దుశర్ల సత్యనారాయణ అడవిలో ఐదు నెమళ్లు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాయి. సోమవారం అడవి పర్యవేక్షకుడు ఉపేందర్, అటవీ శాఖ సెక్షన్ అధికారి గోవర్ధన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అటవిలో సుమారు 400పైగా చిన్నా, పెద్ద నెమళ్లు ఉన్నాయి. అడవికి ఆనుకుని ఉన్న పంట చేలల్లోకి సాయంత్రం పిల్లలతో కలిసి మేతకు వెళ్లి అడవికి వస్తుంటాయి. అయితే అటవీకి సమీపంలోని పత్తి తోటలో కొద్ది దూరంలో ఒకదాని తర్వాత ఒకటి మృతి చెంది ఉండగా స్థానికులు గుర్తించారు. రెండు నెమళ్లు మృతి చెంది వారం రోజులు కావడంతో కుళ్లిపోగా, మిగిలినవి కుళ్లకపోవడంతో మూడు రోజుల కిందట చనిపోయినట్లు భావిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం అడవిలో పాతిపెట్టారు. పంట పొలాల్లో క్రిమిసంహారక మందులు తినడంతో మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. నెమళ్లను ఎవరైనా వేటాడినా, చంపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ సెక్షన్ అధికారి గోవర్ధన్ అన్నారు. ఫారెస్టు ఆయన వెంట సిబ్బంది రమేష్ ఉన్నారు.

వృద్ధురాలిని నమ్మించి.. గొలుసు చోరీ

చిట్యాల, ఫిబ్రవరి 12 : పట్టపగలే ఓ వృద్ధురాలి నుంచి నగలు అపహరించారు. 80 ఏళ్ల వృద్ధురాలిని ఇంటి వద్ద దింపుతామని బస్టాండ్‌లో స్కూటీ ఎక్కించుకుని వెళ్లి బెదిరించి ఈ దారుణానికి పాల్పడ్డారు. సోమవారం ఈ సంఘటన నల్లగొండ జిల్లా చిట్యాలలో చోటుచేసుకుంది. ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన ప్రకారం సంస్థాన్‌నారయణపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు దేశగోని బాలనర్సమ్మ చిట్యాలలో ఉండే కుమారుడి వద్దకు రావడానికి చౌటుప్పల్‌లో బస్సు ఎక్కి చిట్యాలలో బస్టాండ్‌లో దిగింది. ఆమె దిగగానే గుర్తుతెలియని యువతీ, యువకులు స్కూటీపై వచ్చి ఇంటి దగ్గర దింపుతామని ఆమెను ఎక్కించుకున్నారు. జాతీయ రహదారి వెంట చిట్యాల శివారులోకి తీసుకెళ్లి మెడలో నుంచి రెండు తులాల నల్లపూసల గొలుసు బలవంతంగా తీసుకుని ఆమెను అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జేబు దొంగల అరెస్ట్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 12 : ఇద్దరు జేబు దొంగలను నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి పోలీసులు అరెస్టుచేశారు. ఎస్ఐ రామ్మూర్తి సోమవారం తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దర్శి జిల్లాలోని దొనకొండ గ్రామానికి చెందిన మూట వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా వినుకొండ పట్టణం రైలు పేట గ్రామానికి చెందిన పులి దుర్గారావు ఈ నెల 2న కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండులో రమావత్ చందు జేబు నుంచి పర్సు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరా ఆధారంగా నిందితులను గుర్తించారు. సోమవారం ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

అరటినార ఉత్పత్తుల తయారీపై శిక్షణ


అరటి నారతో చేసిన గృహోపకార వస్తువులు

స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. కలెక్టర్ హరిచందన ఆలోచనకు అనుగుణంగా సంబంధిత అధికార యంత్రాంగం ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే స్త్రీ నిధి, ఇతర బ్యాంకు లింకేజీల ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇప్పించి ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తున్న పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలోనే కొత్తగా స్వయం ఉపాధి మార్గాలను అన్వేషిస్తుంది. ఇంటి వద్ద ఉండి స్వయం ఉపాధి పొందేందుకు ఆసక్తి చూపే సంఘ మహిళలకు కుటీర ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇవ్వాలని సంకల్పించారు. అరటి నారతో అందమైన గృహాలంకరణ వస్తువుల తయారీలో తర్ఫీదు ఇవ్వాలని నిర్ణయించారు. జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో సమీక్ష చేసిన అనంతరం కార్యాచరణ చేపట్టాలని భావిస్తున్నారని సమాచారం. అరటినారతో వస్తువుల తయారీపై మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు తొలుత ప్రయోగాత్మక శిబిరం నిర్వహణకు నార్కట్‌పల్లి మండలాన్ని పైలెట్ మండలంగా ఎంచుకున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అరటి నార ఉత్పత్తుల తయారీలో నైపుణ్యం ఉన్న వారితో జిల్లాలోని ప్రతీ మండలం నుంచి ఇద్దరు చొప్పున సుమారు 50మంది మహిళలను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇప్పించాలని భావిస్తున్నారు.

- నార్కట్‌పల్లి

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం


కాసారంలో ప్రభుత్వ భూమిని చదును చేసిన అధికారులు

దేవరకొండ డివిజన్‌లో భూముల ధరలకు రెక్కలు రావడంతో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. ప్రభుత్వ, వక్ఫ్‌బోర్డు భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. ఆక్రమణకు గురవుతున్నాయని ప్రజలు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. వక్ఫ్‌బోర్డు భూములు అన్యాక్రాంతమవుతున్నాయని పట్టణవాసులు వక్ఫ్‌బోర్డు ఉన్నతాధికారులకు, లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో కొద్దిరోజుల క్రితం సీఐడీ, వక్ఫ్ బోర్డు అధికారులు రంగంలోకి దిగి సర్వే చేసి వెళ్లారే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దేవరకొండ మండలం కాసారంలో 13వ సర్వే నెంబర్‌లోని 200 ఎకరాల ప్రభుత్వ భూమిని ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటు కోసం 2021లో అధికారులు పరిశీలించి వెళ్లారు. దానిని కొందరు కబ్జా చేస్తున్నట్లు గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కొల్‌ముంతలపహాడ్ 202 సర్వే నెంబర్‌లో 200 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉంది. భూముల విలువలు పెరుగుతుండటంతో దేవరకొండ, కొండమల్లేపల్లి, చింతపల్లి, అంగడిపేట, చందంపేట, డిండి మండలాల్లో ప్రభుత్వ భూములు, గుట్టలను సైతం ఆక్రమించుకుంటున్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు : శ్రీరాములు, ఆర్డీవో

ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చర్యలు చేపడుతాం. ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు ఏర్పాటుచేస్తున్నాం. కోల్‌ముంతలపహాడ్, కొండమల్లేపల్లిలో కొంతమంది ప్రభుత్వ భూమిలో కడీలు పాతగా రెవెన్యూ అధికారులు తొలగించారు. కాసారం భూములపై సర్వే చేసి కంచె ఏర్పాటు చేస్తాం.

- దేవరకొండ

ఫ్లెక్సీల జోరు.. జనం బేజారు..


నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

జిల్లా కేంద్రమైన నల్లగొండ పట్టణంలో ఫ్లెక్సీల జోరు పెరిగింది. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారి కార్యక్రమాలు లేదంటే, జన్మదిన వేడుకలు పూర్తయిన తర్వాత కూడా ఫ్లెక్సీలు తొలగించే వారు కరువైయ్యారు. చోటా, మోటా రాజకీయ నాయకులతో పాటు పలువురు వ్యాపారులు సైతం ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రోజుల గడుస్తున్నా మునిసిపాలిటీ ఉద్యోగులు, సిబ్బంది తొలగించకుండా నిద్రావస్థలో ఉన్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నాయకుల పుట్టిన రోజు సందర్భంగా కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. అధికారం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ నేతల కోసం ఫ్లెక్సీలు పెడుతున్నారు. ఫ్లెక్సీల నిషేధం ఉన్నా నల్లగొండలో మాత్రం ఆ విధానం పాటించడం లేదు. ఫ్లెక్సీల వల్ల పొల్యూషన్ సమస్య ఉన్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. దుకాణాల్లో కవర్లు స్వాధీనం చేసుకునే అధికారులు ఫ్లెక్సీలను తొలగించకపోవడం గమనార్హం.

జంక్షన్లల్లో ప్రమాదాలు

పట్టణంలోని పలు కూడళ్లల్లో రౌండ్ ఫ్లెక్సీలను, ఇతర సైజుల్లో ఉన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి రోజులు గడుస్తున్నా తొలగించడం లేదు. దీంతో సెంటర్లలో రోడ్లు దాటుతున్నప్పుడు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. జంక్షన్ల వద్ద రోడ్డు దాటినప్పుడు ఫ్లెక్సీల వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో జరిగిన ప్రమాదాల్లో కొందరు క్షతగాత్రులు కాగా మరికొందరు మృత్యువాతపడ్డారు.

మునిసిపాలిటీ ఆదాయానికి గండి

నల్లగొండలో ఎలాంటి అనుమతులు లేకుండానే ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మునిసిపాలిటీ అనుమతితో పాటు కొంత మేరకు ఆ శాఖకు డబ్బులు చెల్లించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒక్కరూ కూడా డబ్బులు కట్టడం లేదని, ఫ్లెక్సీలు మాత్రం పెద్దఎత్తున ఏర్పాటు చేస్తున్నారన్న చర్చ జోరుగా సాగుతోంది. ఈ విషయంపై మునిసిపాలిటీ ప్రణాళిక అధికారి నాగిరెడ్డిని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా పట్టణంలో ఫ్లెక్సీలను వెంటనే తొలగిస్తాం. మంగళవారం లేదా బుధవారం లోగా వాటిని తీసివేస్తాం. ఇందుకు సంబంధించి మునిసిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం.

- నల్లగొండ

ఆడపిల్లలను అన్నిరంగాల్లో ఎదగనివ్వాలి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీడీపీవో పద్మావతి

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 12: సమాజంలో ఆడపిల్లలను అన్ని రంగాల్లో ఎదగనివ్వాలని సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. లింగ వివక్ష లేకుండా రూపుమాపాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని సూచించారు. చట్టాలతో పాటు యోగా, పౌష్టికాహారం, షీటీంలపై, విద్య, ఆరోగ్యం, ఆహార పరిశుభ్రత, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలికల ను, మహిళలపై ఎవరైనా దాడులకు పాల్పడితే టోల్‌ఫ్రీ నెంబర్ 1098, 181, 100, 109 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో కవిత, మీనా, పుష్పలత, విమలత, కళావతి, నీలా, రమణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 30 మంది ఎంపీవోల బదిలీ

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 12: జిల్లాలో 30 మంది మండల పంచాయతీ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందరినీ జిల్లాలోనే వివిధ మండలాల్లో సర్దుబాటు చేస్తూ స్థానచలనం కల్పించారు. వీరంతా ఒకటి రెండు రోజుల్లో విధుల్లో చేరనున్నారు.

బదిలీపై వెళ్లిన డీపీఆర్వోకు సన్మానం


బదిలీపై వెళ్లిన డీపీఆర్వోను సన్మానిస్తున్న అధికారులు

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 12: ఎన్నికల బదిలీల్లో భాగంగా జిల్లా నుంచి మహబూబ్‌నగర్‌కు బదిలీ అయిన డీపీఆర్వో శ్రీనివాస్‌ను అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఐదు సంవత్సరాల 9 నెలలు జిల్లాలో సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు, పలువురు అధికారులు ఉన్నారు. జిల్లా నుంచి బదిలీపై వెళ్లిన డీపీఆర్వో శ్రీనివాస్‌ను తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

అభివృద్ధికి పాటుపడితేనే గుర్తింపు: ఎంపీపీ

మర్రిగూడ, ఫిబ్రవరి 12: ప్రజల సమస్యలు, గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడినప్పుడే గుర్తింపు వస్తుందని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు సూర్యాపేట జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, ఎక్కడ ఉన్నా ఏ మండలంలో పనిచేసినా ప్రజల మన్ననలు పొందాలంటే అభివృద్ధికి తోడ్పాడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవోడీ యూసుబ్, సూపరింటెండెంట్ యాకుబ్, ఏపీఎం నర్సింహ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకపోతే చర్యలు

● ఉపాధ్యాయులపై ఎంఈవో ఆగ్రహం

తిప్పర్తి, ఫిబ్రవరి 12: సమయపాలన పాటించకపోతే కఠినచర్యలు తీసుకుంటామని ఎంఈవో కత్తుల అరుంధతి హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని జొన్నగడ్డలగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఇరువురు సమయానికి రాలేదనే సమాచారంతో ఆమె పాఠశాలకు వెళ్లారు. పాఠశాలలోని 21 మంది విద్యార్థులతో ప్రార్థన చేయించి వారిని తరగతుల వారీగా కూర్చోబెట్టి బోధించారు. ఉదయం 11 గంటల తర్వాత ఉపాధ్యాయులు పాఠశాలకు చేరుకున్నారు. వారి సమయ పాలనపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఉపాధ్యాయులు సమయానికి రాకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే తమ పిల్లలకు ఉత్తమ విద్య ఎలా అందుతుందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

హాస్టళ్ల నిర్వహణపై నిర్లక్ష్యం తగదు : కలెక్టర్

● మిర్యాలగూడ హెచ్‌డబ్ల్యూవో సస్పెన్షన్


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 12: హాస్టళ్ల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హరిచందన దాసరి హెచ్చరించారు. సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంతో పాటు, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సోమవారం ఆమె తన ఛాంబర్‌లో సంక్షేమ శాఖల అధికారులతో వసతిగృహాల నిర్వహణ, సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు మెనూప్రకారం భోజనం అందించాలన్నారు. అయితే మిర్యాలగూడ ప్రీ మెట్రిక్ గిరిజన సంక్షేమ బాలికల వసతిగృహం అధికారి ఎం.అహల్య హాస్టల్‌లో ఉండకుండా, విద్యార్థినులకు భోజనం సరిగా పెట్టకపోవడంతో ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హాస్టల్‌ను తనిఖీ చేసిన అనంతరం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఇన్‌చార్జి అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలి

డిండి, కట్టంగూరు, కొండమల్లేపల్లి, మునుగోడు, ఫిబ్రవరి 12: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16వ తేదీన చేపట్టే దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాలోని పలు మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పలు సంఘాలకు చెందిన నాయకులు మాట్లాడారు. కేంద్రప్రభుత్వం కార్మికులు, రైతాంగం, ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదని, కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్‌పరం చేస్తుందని ఆరోపించారు. లేబర్ కోడ్‌లను కుదిస్తూ కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్లకు వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రజలు, కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

● డిండి మండల కేంద్రంలో ఈ నెల 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె పోస్టర్‌ను ఏఐటీయూసీ జిల్లా సహాయకార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బూషిపాక లింగమయ్య, రమావత్ జవహర్, బలుమూరి లక్ష్మయ్య, గంగమ్మ, ఇద్దమ్మ, జంగమ్మ, రేణయ్య పాల్గొన్నారు.

● కట్టంగూరులో నిర్వహించిన సమావేశంలో జీపీ కార్మికుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొండ అంజయ్య, ఐఎఫ్‌టీయూ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్ మాట్లాడారు. జీపీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయంలో సమ్మె నోటీసును అందజేశారు. బొల్లేపల్లి గ్రామంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో పున్నం రాజు, వెంకన్న, వెంకటయ్య, లింగయ్య, రామలింగయ్య, క్రాంతికుమార్, మహేష్, గణేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమలో నాయకులు అలమోని మల్లయ్య, పెద్దబాలు, సోమ్లా, చందర్, కిషన్, రూప్‌సింగ్ పాల్గొన్నారు.

● మునుగోడులోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు చాపల శ్రీను మాట్లాడారు. సమావేశంలో నాయకులు బెల్లం శివయ్య, దుబ్బ వెంకన్న, గిరి, సైదులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ప్రతిష్ఠోత్సవాలు

మునుగోడు, నాగార్జునసాగర్, ఫిబ్రవరి 12: మునుగోడులో నూతనంగా పునర్నిర్మించిన శ్రీభక్త మార్కండేయ ఆలయంలో స్వాముల విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాత సేవతో మొదలుపెట్టి పురోహితుల మంత్రోచ్ఛారణల నడుమ పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మండపార్చనలు, గణపతి హోమం, జలదివాసం, నైవేద్యం, తీర్థప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

● నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం మంగళవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతీ రోజు పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రుత్వికులు బ్రహ్మశ్రీ సీతారామాచార్యులు, బ్రహ్మశ్రీ సతీష్‌కుమార్, శాండిల్య, దత్తప్రసాదశర్మ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పరిరక్షణ కోసమే సభ : టీడీపీ

మర్రిగూడ, ఫిబ్రవరి 12: కృష్ణా జలాల హక్కుల పరిరక్షణ కాదు బీఆర్‌ఎస్ పరిరక్షణ కోసమే నల్లగొండలో కేసీఆర్ సభ నిర్వహిస్తున్నారని టీడీపీ ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. నాంపల్లి మండలంలో సోమవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు కృష్ణా జలాలపై హక్కులను కాపాడటాన్ని విస్మరించి నేడు పరిరక్షణ అంటే నమ్ముతారా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఛీత్కారానికి గురైన కేసీఆర్ తమ పార్టీ ఎమ్మెల్యేలు, క్యాడర్ కాపాడుకోవడం కోసమే సభ నిర్వహిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజు ముందు నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఏపీ సీఎం జగన్ పోలీసులతో ఆక్రమించుకుని సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి బీఆర్‌ఎస్‌కు లబ్ధి చేయాలని చూశారని ఆరోపించారు. ఇప్పుడు ఏపీకి వెళ్లే కృష్ణాజలాల వివాదం పేరుతో ఏపీలో రాబోయే సాధారణ ఎన్నికల్లో వైసీపీ జగన్‌కు మేలు చేసేందుకు బీఆర్‌ఎస్ లబ్ధి పొందేందుకు డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. డిండి ప్రాజెక్టును పూర్తి చేయకుండా, నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మొగుదాళ్ల పార్వతమ్మ, నాయకులు దోమల వెంకటయ్య, పగడాల లింగయ్య, యాదయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పులిజాడ కోసం గాలించిన అధికారులు


ఎం.ఎడవల్లి, ప్రెక్లా శివార్లలో పరిశీలిస్తున్న అటవీ అధికారులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12: నార్కట్‌పల్లి మండలంలోని ఏపీ లింగోటం, ఎం.ఎడవల్లి, పోతినేనిపల్లె గ్రామాల శివార్లలో పులి సంచరించిందన్న పుకార్ల నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు సోమవారం ఆయా గ్రామాల్లో తనిఖీ చేశారు. నల్లగొండ, మిర్యాలగూడ ఎఫ్ఆర్‌వోలు బాచిరెడ్డి, ఆనంద్, చిట్యాల, నకిరేకల్ ఎస్ఎఫ్‌వోలు మల్లారెడ్డి, అశోక్‌రెడ్డి, నార్కట్‌పల్లి ఎఫ్‌బీవో భవాని పులి జాడ కోసం గాలించారు. అదిమల్ల వెంకన్నతో పాటు ఆయా గ్రామస్థులను వెంట బెట్టుకుని పరిసర ప్రాంతాలను గాలించి పరిశీలించారు. ఎక్కడా పులి సంచరించిన ఆనవాళ్లు లభించలేదన్నారు. ఎక్కడా పులి అడుగులు కనపడలేదని, పులి సంచరిస్తుందని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమాచారం నిజం కాకపోవచ్చని అన్నారు. అయినా ప్రజల్లో ధైర్యం కోసం మరోసారి పరిశీలిస్తామని అధికారులు పేర్కొన్నారు.

విద్యార్థుల మృతిపై న్యాయ విచారణ జరిపించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దేవరకొండ, ఫిబ్రవరి 12: రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆలిండియా సమత సైనిక్‌దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, నియోజకవర్గ కన్వీనర్ వస్కుల రాజ్‌కుమార్ కోరారు. విద్యార్థుల మృతిపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ సోమవారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయ అధికారి ముబిన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గురుకులంలో విద్యార్థుల సూసైడ్ మరణాలు రోజు, రోజుకు పెరిగిపోతున్నాయని, మరణాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, అందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి వెంకటయ్య, అందుగుల గిరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలి'

దామరచర్ల, ఫిబ్రవరి 12: జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రెండో విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలని బీసీ, యాదవ సంఘం నాయకులు కోరారు. నల్లగొండలో కలెక్టర్ హరిచందనకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వగిడి జీడయ్యయాదవ్ మాట్లాడుతూ అప్పులు తీసుకొచ్చి మరి డీడీలు కట్టి సంవత్సరం కావొస్తున్నప్పటికీ ఇప్పటివరకు యాదవులకు గొర్రెలు పంపిణీ చేయకపోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపు రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీను, నాయకులు గంగుల బంగారు, అమరయ్య, యాదగిరి, సైదులు, శ్రీను, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

తాటికల్ పీఏసీఎస్ చైర్మన్‌గా వెంకటేశ్వర్‌రావు


బాధ్యతలు చేపడుతున్న వెంకటేశ్వర్‌రావు

నకిరేకల్, ఫిబ్రవరి 12: నకిరేకల్ మండలంలోని తాటికల్ పీఏసీఎస్ చైర్మన్‌గా వైస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు సోమవారం ఎంపికయ్యారు. ఈ నెల 8వ తేదీన చైర్మన్‌గా ఉన్న పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ వైస్‌చైర్మన్‌కు తాత్కాలికంగా పదవీ బాధ్యతలు అప్పగించాలని ఈ నెల 9వ తేదీన ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ పదవిని శాశ్వతంగా కొనసాగించాలని వైస్ చైర్మన్‌ను ఎన్నుకోవాలని పాలకవర్గం చేసిన తీర్మానాన్ని జిల్లా సహకార అధికారికి పంపించామని సీఈవో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్‌రావును మునిసిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మాద ఎల్లేష్, కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, నకిరేకంటి ఏసుపాదం, గుండగాని వెంకన్న తదితరులు ఘనంగా సన్మానించారు.

సంక్షిప్త సమాచారం...

నల్లగొండటౌన్: గ్రామంలో పారిశుధ్యం పట్టించుకోకుండా, గ్రామ పంచాయతీకి వినియోగించాల్సిన గ్రామ పంచాయతీ ట్యాంకర్‌ను రైస్‌మిల్లర్లతో కుమ్మక్కై అద్దె నడుపుతున్న సంబంధిత గ్రామ కార్యదర్శి, ఇతర సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నిడమనూరు మండలం శాఖాపురం గ్రామస్థులు డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో వారు కలెక్టర్ హరిచందనకు వినతిపత్రం సమర్పించారు. గ్రామపంచాయతీ ఆస్తులైన ట్యాంకర్‌ను ఇష్టానుసారంగా అద్దెకు వాడుకుంటున్నారని ఆరోపించారు.

కనగల్: మండలంలోని అమ్మగూడెం చెరువు శిఖం భూమి ఆక్రమణలను తొలగించి చెరువును కాపాడాలని బీఎస్పీ మండల కన్వీనర్ కొండ నరేందర్ డిమాండ్ చేశారు. కొంతమంది బడా వ్యక్తులు చెరువు శిఖం భూములను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారని, దీంతో చెరువు విస్తీర్ణం తగ్గి నీటి నిల్వ సామర్థ్యం ఏటేటా తగ్గుతుందన్నారు. అధికారులు స్పందించి కబ్జాదారులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అడవిదేవులపల్లి: పాఠశాలల్లో అక్రమ డిప్యుటేషన్లను రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని ఎంపీపీఎస్, కొత్తనందికొండలోని ఎంపీపీఎస్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ఎలాంటి ఉత్తర్వులు లేకుండా డిప్యుటేషన్ వేసినట్లు తెలిపారు. అధికారులు స్పందించి అక్రమ డిప్యుటేషన్‌ను రద్దు చేయాలన్నారు.

మిర్యాలగూడటౌన్: పద్మశాలీలు ఐకమత్యంగా ఉండాలని పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు జెల్లా రాంబాబు అన్నారు. మార్కండేయస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పద్మశాలీల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు ప్రకటించాలన్నారు.

● విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆప్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కీర్తి అశోక్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో సిలబస్ పూర్తి చేయాలని, విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

రామగిరి: గిరిజన ఆరాధ్య దైవమైన సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న ప్రతీ గిరిజన ఉద్యోగులకు సెలవు మంజూరు చేయాలని లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి బుదావత్ లచ్చిరాంనాయక్ కోరారు.

దామరచర్ల: మండలంలోని వాడపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ కోరారు.

కనగల్: మంత్రి వెంకట్‌రెడ్డి సహకారంతో కనగల్‌లో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఏడో వార్డును పీఆర్ఏఈ శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. వార్డులోని పారిశుధ్య సమస్యను పరిష్కరించడానికి అవసరమైన నిధులను కేటాయించాలని మంత్రిని కోరుతానన్నారు.

త్రిపురారం: విద్యార్థులు కష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎంఈవో బాలాజీనాయక్ అన్నారు. త్రిపురారం, నీలాయిగూడెం జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు విస్డం ఫర్ విన్ స్వచ్ఛంద సంస్థ అందజేసిన పరీక్ష సామగ్రిని ఆయన అందజేశారు.

హాలియా: హాలియా నూతన సీఐగా రాఘవరావు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ రాఘవరావును కార్యాలయ సిబ్బంది, పలువురు ఘనంగా సన్మానించారు.

చండూరు: అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ రవీందర్‌రెడ్డి హెచ్చరించారు. చండూరు పట్టణంలో ఉన్న వాగు నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో ఎస్ఐ సురేష్‌తో కలిసి వాగులో తవ్వకాలను పరిశీలించారు. ఇసుక అక్రమంగా తరలిస్తే వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మర్రిగూడ: రమాబాయిఅంబేడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని బీజేపీ నాయకులు ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, యార గోపాల్ అన్నారు. నాంపల్లి మండలంలోని హాస్టల్‌లో రమాబాయి జయంతిని నిర్వహించారు.

కనగల్: మండలంలోని చినమాదారం హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి బొడిగ కార్తికేయన్ రాష్ట్రస్థాయి ఇన్‌స్పైయిర్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో కార్తికేయన్ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల హెచ్‌ఎం పద్మ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని హెచ్‌ఎంతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి ఘనంగా సన్మానించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

కట్టంగూరు, ఫిబ్రవరి 12: షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. ఈ సంఘటన మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. బాధితుడు పర్వతం సైదులు తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్ కావడంతో నిప్పురవ్వలు లేచి గుడిసె కమ్మలకు అంటుకోవడంతో దగ్ధమైందని తెలిపారు. ఈ ప్రమాదంలో రూ.20 వేల నగదు, వస్తుసామగ్రి, మంటల్లో కాలిబూడిదైంది. ప్రమాదంలో రూ.50 వేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. బాధిత కుటుంబాన్ని యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్ పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో ఏనుగు సైదులు, మహేష్, ఉపేందర్, నర్సింగ్ సంతోష్ ఉన్నారు.

20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

త్రిపురారం, ఫిబ్రవరి 12: వాహనంలో తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలంలోని మారమ్మగుడి వద్ద సోమవారం తెల్లవారుజామున పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా టీఎస్05 యూడీ 1936 నంబర్ గల వాహనం 40 బస్తాలు (20క్వింటాళ్లు) రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహన డ్రైవర్ ధనావత్ జైపాల్, మరో మహిళ ధనావత్ సాలమ్మను విచారించగా కొన్ని రోజులుగా చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజల వద్ద నుంచి రేషన్‌బియ్యం సేకరించి ఆంధ్ర ప్రాంతానికి తరలించి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

CLASSIFIEDS

కావలెను

★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర। 7207445296

AJV_183137

PLOT FOR SALE

★ సూర్యాపేట హైటెక్ బస్‌స్టాండు దగ్గరలో మానస నగర్ పరిధిలో 233 Sq.Yards గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్ సం.ప్ర. 7386961090

AJW-177953

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)

210/- Only

Extra Line 45/- Only

For Ads Contact :

NALGONDA DIST
9985413365, 9985413656
7702511532

SURYAPET DIST
9703618713,
9985401015

YADADRI BHONGIRI DIST
9177572576